క్లుప్తంగా

ఆడారి గెలుపే ధ్యేయం



ఎస్సీబీసీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: పశ్చిమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపు కోసం అంతా సమష్టిగా పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు పార్టీశ్రేణులను కోరారు. అనంతరం 92వ వార్డు ఎస్సీ బీసీ కాలనీలో శనివారం సాయంత్రం ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలతో మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను, ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడ, అనుబంధ సంఘాల నాయకులు కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కో ఆప్షన్ సభ్యుని పదవికి బెహరా రాజీనామా



మేయర్ హరివెంకటకుమారికి రాజీనామా పత్రం అందిస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు భాస్కరరావు తన పదవికి రాజీనామా చేశారు. శనివారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి తన రాజీనామా పత్రాన్ని అందించారు. అనారోగ్య కారణాల వల్ల కోఆప్షన్ సభ్యుడిగా తగిన న్యాయం చేయాలేకపోతున్నానని, అందుకు తన రాజీనామాను ఆమోదించాలని ఆయన కోరారు.

89వ వార్డులో ముత్తంశెట్టి ప్రచారం



భగత్‌సింగ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు భీమిలి నియోజకవర్గం భగత్‌సింగ్‌నగర్లో భీమిలి ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

'కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతాం'

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మాలనే దుర్మార్గపు ఆలోచనను విరమించుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. లేకుంటే పోరాటాల ద్వారా ప్రైవేటీకరణ అంశానికి తెరపడేలా చేసి, కేంద్రానికి తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1171వ రోజు, శనివారం ఎస్ఎంఎస్-2 విభాగ కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు. ముందుగా ఉక్కు పోరాట యోధుడు, దివంగత తమనంపల్లి అమృతరావు 35వ వర్ధంతిని పురస్కరించుకుని దీక్షా శిబిరం వద్ద అమృతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సంపదైన విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం దేశ వ్యాప్త ఉద్యమాలకు కార్మికులు సిద్ధమన్నారు.

సంక్షేమం డబుల్



డ్వాక్రా సంఘాలకు రూ.3 లక్షల వరకు సున్న వడ్డీ, రెండు విడతల్లో పెన్షన్ పెంపు, వైఎస్సార్ చేయూత రూ.1,20,000 నుంచి రూ. 1,50,000 వరకు పెంపు, పేద విద్యార్థులకు విద్య దీవెన, వసతి దీవెన పథకాలు ఎంతో ఉత్తమమైనవి. వచ్చే ఐదేళ్లలో జగనన్న విదేశీ విద్యా దీవెనకు ఎంపిక కాని ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు ఈ ఏడాది నుంచి వారు విదేశీ విద్యకు తీసుకున్న బ్యాంకురుణంలో రూ. 10 లక్షల వరకు ప్రభుత్వమే వడ్డీ భరించడం వంటివి అద్భుతంగా ఉన్నాయి.

–తోనంగి వెంకటరమణి , ప్రతిభ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్

చాలా నిజాయితీగా ఉంది



నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచనతో వారికి స్కిల్డ్ డెవలప్‌మెంట్ కోర్సు ద్వారా యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన బాగుంది. పలు ప్రభుత్వ రంగ పాఠశాలలో జగన్ చేపట్టిన మార్పులు ఎంతో మంది పేద విద్యార్థులకు ఉపయోగకరంగా మారాయి. జగన్ మేనిఫెస్టో చాలా నిజాయితీగా ఉంది. చేసేవే చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ మేనిఫెస్టో రూపొందించడం పేదలకు మేలు జరిగేలా ఉంది.

– లొడగల రాజుయాదవ్, బిల్డర్

డ్రైవర్లకు ప్రమాద బీమా పెంపు హర్షణీయం



డ్రైవర్‌లకు ప్రమాదబీమా రూ.లక్ష ఇస్తాననడం చాలా సంతోషకర విషయం. ప్రతి ఒక్క డ్రైవర్‌కు వాహన మిత్ర సాయం కొనసాగింపు బాగుంది. ఏడాదికి రూ.2.50 లక్షల జీతం ఉన్న వారికి కూడా ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని చెప్పటం, విశాఖపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించేలా మ్యానిఫెస్టో రూపొందించడం అద్భుతంగా ఉంది.

– సమ్మిడి పైడిరాజు , టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ప్రతినిధి

మెప్పించేలా.. మురిపించేలా

- చేసేవే చెప్పారు.. సంక్షేమం కొనసాగించారు
- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై ప్రజల హర్షాతిరేకాలు

మేనిఫెస్టోతో ప్రజలను మభ్యపెట్టడం గతంలో చూశాం. జగన్ వచ్చిన తరువాత ఓ లెక్క..రాకముందు ఓ లెక్క అన్నట్టు ఓ పవిత్ర గ్రంథంలా మార్చేశారు. మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని బలంగా నమ్మిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అందుకే గత ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో 'నవరత్నాలు' చేర్చి..ప్రజలకు మేలు చేకూర్చారు. చేసేవే చెప్పారు. మాట తప్పకుండా 99 శాతం ఎన్నికల హామీలు చేశారు. 2024లో సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ నవరత్నాలు 2.0 మరోసారి పేదలకు సన్నిహితుడిగా జగన్ మారారు. శనివారం వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై అన్ని వర్గాల నుంచి విశేష స్పందన వచ్చింది. పలువురు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

– మల్కాపురం/గోపాలపట్నం/ సింథియా



పూర్తి విశ్వాసం ఉంది



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో నూటికి నూరు శాతం అమలు చేస్తారని పూర్తి విశ్వాసం ఉంది. 2019 ఎన్నికలను ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 99 శాతం పూర్తి చేశారు. మా కుటుంబంలో ప్రస్తుతం ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సంతోషంగా బతుకుతున్నామంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాలే కారణం. మా పిల్లలకు అమ్మఒడి, నాకు వైఎస్సార్ చేయూత, పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటిపట్టా అందించి మా జీవితాల్లో వెలుగులు నింపారు. మళ్లీ ఇటువంటి ప్రభుత్వం అధికారంలోకి రావాలి. జగనే సీఎం కావాలి.

– కంబాల జయమ్మ, ప్రకాష్‌నగర్, 62వ వార్డు

ట్రెండ్ సెట్ చేశారు



అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు వర్తింపజేయడం చాలా ఆనందంగా ఉంది. గత మేనిఫెస్టోను కొనసాగిస్తూ..మరింత లబ్ధి చేకూరేలా అమలుచేసేవి మాత్రమే పొందుపరచడం సీఎం జగన్‌పై మరింత విశ్వాసం పెరిగేలా చేసింది. అమలుకాని హామీలు ఇచ్చేనాయకులను గతంలో చూశాం..మేనిఫెస్టో అంటే ఇలా ఉండాలని ట్రెండ్ సెట్ చేసిన వ్యక్తి మాత్రం జగన్‌మోహన్‌రెడ్డే. అమ్మ ఒడి, రైతు భరోసా వంటి పలు పథకాల మొత్తాలను పెంచడం ఎంతో మందికి మేలు కలిగిస్తుంది.

– కె.మల్లేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగి

జగన్ అంటేనే ఓ నమ్మకం



ఈసారి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో మరింత మెరుగ్గా ఉంది. దీని వల్ల ఎంతో మందికి లబ్ధి కలుగుతుంది. ముఖ్యంగా జగన్‌మోహన్ రెడ్డి చెబితే చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉంది. ఈ మేనిఫెస్టోలో విద్యా, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించారు. నమ్మదగిన మ్యానిఫెస్టో ఇది. పేదలకు ఆర్థిక స్థితిగతులు మార్చే విధంగా రూపొందించారు. గత సంక్షేమాన్ని కొనసాగిస్తూ నవరత్నాలకు మెరుగులు దిద్దారు. పేదలకు మరింత మేలు కలిగేలా మేనిఫెస్టో రూపొందించారు.

– కంపర రామకృష్ణ, కంపరపాలెం

మేనిఫెస్టో అమల్లో జగన్ నంబర్ వన్



గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. అందుకే జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోపై ప్రజలకు నమ్మకం ఏర్పడింది. చెప్పిందే చేస్తాడు..చేసేవే చెబుతాడని బలంగా నమ్మారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన నాయకుడు దేశంలోనే మరొకరు ఉండరు. విద్య, వైద్యం, వ్యవసాయం, పేదలకు ఇళ్లు, మహిళా సంక్షేమం, సామాజిక భద్రతే ప్రధాన అంశాలుగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు.

– సుబ్బారావు, సీతమ్మధార

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం



రమాకుమారిని సత్కరించిన 62వ వార్డు మహిళా నాయకులు

సింథియా : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 62వ వార్డు పరిధి అల్లూరి సీతారామరాజుకాలనీలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో వార్డు మహిళా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ లతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సోదరి రమాకుమారి హాజరయ్యారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేశారన్నారు. పేదల అభ్యున్నతి కోరే ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్నవారు..మేధావులు, మధ్యతరగతి ప్రజలు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఆశీసులు అందజేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు భీశెట్టి గణేష్, నాయకులు అనంతలక్ష్మి, రఘు, బాబూరావు, భారతి, డాక్టర్ చింతాప్రభాకర్, జీవన్, చిన్నారావు, అప్పలరాజు, లక్ష్మణ్, ఫణికుమార్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కంపెనీ సెక్రటరీల పాత్ర కీలకం

ఉక్కునగరం: దేశంలో పారదర్శకత, నిజాయితీని సంస్థాగతీకరించడంలో కంపెనీ సెక్రటరీల పాత్ర కీలకమని స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ ఎస్.సి.పాండే అన్నారు. ఉక్కు ఎల్‌డీసీ ఆడిటోరియంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) విశాఖ చాప్టర్ శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కంపెనీ సెక్రటరీ పాత్ర, ప్రాముఖ్యతలను ఉదాహరణలతో వివరించారు.

పాలల్లో 'నీళ్ల'లా టీడీపీలో కలిసిపోయాడు



గోపాలపట్నం టీడీపీ కార్యాలయంలో జీవీఎంసీ ఉద్యోగి సువ్వాడ మురళి

- నిబంధనలు అతిక్రమించి టీడీపీ కార్యక్రమాల్లో జీవీఎంసీ వాటర్ వర్క్స్ విభాగ ఉద్యోగి
- పట్టించుకోని ఎన్నికల అధికారులు

గోపాలపట్నం : ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీ నేతల నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొకూడదు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మల్లికార్జున ఆదేశించారు. అయితే ఎన్నికల అధికారి ఆదేశాలు కంటే మా గణబాబు చెప్పిందే వేదం అన్నట్టు జీవీఎంసీ వాటర్ వర్క్స్ విభాగ ఉద్యోగి సువ్వాడ మురళీ వ్యవహరిస్తున్నాడు. పాలల్లో నీళ్లలా టీడీపీలో కలిసిపోతున్నాడు. ఏకంగా పార్టీ సమావేశాల్లో పాల్గొంటున్నాడు. గోపాలపట్నం టీడీపీ కార్యాలయంలో పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశం జరిగిన ప్రదేశంలో ఓ కార్యకర్తలా మురళీ కలియతిరిగాడు. ఎమ్మెల్యే సూచనల మేరకు పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడని తోటి ఉద్యోగులు చెబుతున్నారు. ఎన్నికల నిబంధనలు మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కనీసం వలంటీర్ల సైతం ఏ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని భేఖాతరు చేస్తూ మురళీ ఇలా హాజరు కావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తన అవసరం కోసం గణబాబు ప్రభుత్వ ఉద్యోగులను వాడుకోవడం..బలిచేయడం ఇదేమీ కొత్తకాదని గుసగుసలు వినిపిస్తున్నాయి.

జనబలమే జగన్‌కు అండ



62వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న పిల్లా రమాకుమారి



ప్రకాష్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రమాకుమారి

సింథియా: గత టీడీపీ హయాంలో రాష్ట్రం నాశనం అయిందని..వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తలెత్తుకొనేలా ఏపీని మార్చారని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి పేర్కొన్నారు. జీవీఎంసీ 62వ వార్డులో ప్రకాష్‌నగర్ 121 పోలింగ్ బూత్ పరిధిలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. వచ్చే ఎన్నికల్లో సోదరుడు, వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారానికి వచ్చిన రమాకుమారిని ప్రజలు అక్కున చేర్చుకున్నారు. మహిళలు పూలవర్షం కురిపించారు. ప్రకాష్‌నగర్ ఏడుగుళ్ల జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం అమ్మవార్లను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనబలం జగన్‌కు అండగా ఉందన్నారు. కూటమి నేతలెందరొచ్చినా జగన్ విజయాన్ని ఆపలేరన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, నాయకులు సూరాడ అనుదీప్, రావాడ అప్పారావు, వెంకట రత్నం, భారతి, మసేనమ్మ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

పొలం బావిలో ఈతకు దిగి మృత్యువాత



సింగూరు రవికుమార్ మృతదేహం

దేవరాపల్లి: విశాఖ నగరం వేపగుంటకు చెందిన సింగూరు రవికుమార్ (45) అనే విలేకరి పొలం బావిలో ఈతకు దిగి మృతి చెందాడు. ఈ ఘటన దేవరాపల్లి మండలం ముషిడిపల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మృతుడు సోదరుడు సుధాకర్ కథనం మేరకు... మృతుడు రవికుమార్ వేపగుంటలోని ఒక స్థానిక పత్రికలో విలేకరిగా పని చేస్తున్నాడు. అన్నదమ్ములిద్దరూ కలిసి తమ ద్విచక్ర వాహనంపై ముషిడిపల్లి శివారు కొటాన వారి కల్లాలు సమీపంలో విశ్రాంత ఉపాధ్యాయుడు సత్యారావు పొలానికి వచ్చారు. సదరు విశ్రాంత ఉపాధ్యాయుడు వారితో కొద్ది సేపు మాట్లాడిన తర్వాత తన పొలం పనిలో నిమగ్నమయ్యాడు. అన్నదమ్ములిద్దరూ అక్కడ సమీపాన బావిలో స్నానానికి దిగి కొద్ది సేపు ఈత కొట్టారు. రవి కుమార్ బావిలో మెట్టుపై కూర్చొని ఉండగా, తమ్ముడు సుధాకర్ బయటకు వచ్చేశాడు. తన అన్నను కూడా వచ్చేయాలని పిలిచాడు. ఎంతకీ పలకకపోవడంతో వెళ్లి చూడగా అందులో కనిపించలేదు. ఒకవేళ మునిగిపోయి ఉంటాడని అనుమానంతో సమీప రైతులతో కలిసి వెతకగా, మృతదేహం బయటపడింది. సంఘటన స్థలాన్ని ఎస్ఐ నాగేంద్ర పరిశీలించారు. మృతుడి తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య అనురాధ, కుమారులు విహాన్, భన్సీ ఉన్నారు. ఇతడి కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉండగా, రవికుమార్ తన తండ్రి జగన్నాథంతో కలిసి వేపగుంటలో ఉంటున్నాడు.

ప్రజల నమ్మకం జగన్



సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్



ప్రచారంలో ఆడారి ఆనంద్‌కుమార్



సెల్ఫీ దిగుతున్న ఆనంద్‌కుమార్

- ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడు జగన్
- నవరత్నాల ప్లస్‌తో మరింత సంక్షేమ పాలన
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్
- 61వ వార్డులో విస్తృత ప్రచారం



ఓటు అభ్యర్థిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : ప్రజల నమ్మకం జగన్..ప్రజలకు భరోసా జగన్..పేదల నేస్తం జగన్ అని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ప్రజలకు తోడుగా..వారికి అన్ని వేళలా ఓ అన్నలా..ఓ మనవడిలా అండగా నిలుస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జీవీఎంసీ 61వ వార్డులో మల్కాపురం , గాంధీజీవీధి, పల్లివీధి, గొల్లవీధి, హనుమాన్ టెంపుల్ సెంటర్, మల్కాపురం మార్కెట్ ఏరియాలో శనివారం సాయంత్రం ఆడారి ఆనంద్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. జగనన్న అంటే ఓ నమ్మకం కనుకనే ఆయనను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారన్నారు. జగనన్న నిర్వహించిన మేమంతా సిద్ధం బస్సు యాత్రలకు తరలివచ్చిన జనమే ఇందుకు నిదర్శనమన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశామని, 2024లో కూడా సాధ్యమైన హామీలు మాత్రమే ఇస్తున్నామని, వాటిని కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. అమలు చేయలేని హామీలిచ్చే చంద్రబాబును ప్రజలు నమ్మవద్దని హితవు పలికారు. ఆడారి ఆనంద్‌కుమార్‌కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభిమానులు పూలవర్షం కురిపించారు. యువత పార్టీ జెండాలు చేతబూని జయహో జగన్..జయహో ఆడారి అంటూ నినాదాలు చేశారు. నవరత్నాలు ప్లస్ ద్వారా ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఐదేళ్లలో మరింత సంక్షేమ పాలన అందించనున్నారన్నారని ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో మాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్‌తో సమానమన్నారు. వైఎస్సార్‌సీపీ మ్యానిఫెస్టో అంత పవిత్రంగా ఉంటుందన్నారు. ఐదేళ్లలో అవినీతి లేని పాలన జగన్ అందించారని, అలాగే పేదల చెంతకే సంక్షేమ పథకాలు వచ్చే విధంగా తన పాలన సాగించారని తెలిపారు. వచ్చే ఐదేళ్లు మరింత అత్యుత్తమ పాలన అందించనున్నారని చెప్పారు. చంద్రబాబు పాలనలో ఏటా రెవెన్యూ లోటుతో నడిచిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి చంద్రబాబు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా జగన్‌కు అండగా నిలవాలని అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, మండల క్లస్టర్ -1 అధ్యక్షుడు కలిదండి బద్రీనాథ్, జేసీఎస్ కన్వీనర్ భోగవల్లి నాగభూషణం, నాయకులు దాడి సత్యనారాయణ, ఎన్వీ రమణ, మంగ, బాలు, బూస అప్పలరెడ్డి, ఆడారి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నా..మీ వెంటే మేమంతా..

మల్కాపురం: కష్టం అంటే కళ్లముందు ప్రత్యక్షమవుతాడు..అడగకుండానే సమస్యలు తెలుసుకుని సాయమందిస్తాడు..అందరివాడు మా ఆనంద్ అన్నయ్య అంటూ మహిళలు జేజేలు పలుకుతున్నారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌కు తామంతా అండగా ఉంటామని, ఆయనను గెలిపించుకుంటామిన ప్రతినబూనారు. 61వ వార్డు మల్కాపురం ,గొల్లవీధి,పల్లివీధి ప్రాంతాలకు చెందిన మహిళ నాయకురాలు మంగ,రాజేశ్వరిల ఆధ్వర్యంలో పలువురు మహిళలు శనివారం మల్కాపురం పరిధిలో జరిగిన ప్రచార కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. వీరంతా క్యాంప్ కార్యాలయం వద్ద ఆడారి ఆనంధ్‌కుమార్‌ను కలిసి మద్దతు తెలిపారు. అనంతరం ప్రచారంలో పాల్గొన మంగ, రాజేశ్వరిలు మాట్లాడుతూ ఇటీవల తమ ప్రాంతంలో గూడు లేని ఓ నిరుపేద కష్టాన్ని గుర్తించిన ఆడారి ఆనంధ్ అన్న.. ఆమె ఇంటి నిర్మాణానికి ముందుకొచ్చరన్నారు. పదేళ్లుగా పశ్చమలో ఎమ్మెల్యేగా ఉన్న గణబాబు ఏనాడు ప్రజల సమస్యలను గుర్తించలేదన్నారు. పేదల కష్టాలు తెలుసుకున్న వాడే నిజమైన నాయకుడు అని అలాంటి నేత ఆడారి ఆనంద్‌కుమార్ అని పేర్కొన్నారు.



ఆనంద్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు

రక్తదానం చేసిన వైద్య విద్యార్థులు

మహారాణిపేట : ఆంధ్రా మెడికల్ కాలేజీ బ్లడ్ బ్యాంక్, ఎన్ఎస్ఎస్ యూనిట్, ఏఎంసీ బ్లడ్ డొనేషన్ స్టూడెంట్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో శనివారం కేజీహెచ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఆరు వైద్య విద్యార్థుల బృందాలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రక్తదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎస్‌పీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.మనోజ్ అరవింద్, అనాటమీ అసిస్టెంటు ప్రొఫెసర్ డాక్టర్ హేమరాధిక, ఎస్‌పీఎం, మెడిసిన్, ఓబీజీ, పోస్టు గ్రాడ్యుయేట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.